


అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం
శ్రీ సత్యసాయి
5
శనివారం 04 - 01 - 2024

# గిరిజన బంజారా మహిళ ప్రాణం ఖరీదు 5 లక్షల రూపాయలు

అనంతపురం , జనవరి 3 (అనంత ప్రభ)

● జ్వరం వస్తుందని ఆర్.ఎం.పి ఆసుపత్రికి పోతే.. సూది మందేసి చంపేశారు..!!

● అనంతపురం జిల్లా గుమ్మగట్ట మండలం భూప సముద్రం గ్రామంలో ఆర్.ఎం.పి వైద్యుడు బోయ చిరంజీవి నిర్వాకం

● బ్రహ్మసముద్రం మండలం రాయలూరి తాండకు చెందిన జ్యోతి బాయ్ అనే 31 ఏళ్ల మహిళకి సాధారణమైన సీజనల్ వ్యాధి... జ్వరంతో పాటు దగ్గు జలుబు వచ్చింది.

● మందు బిల్లా..సూది మందు వేసుకుంటే జబ్బు నయమైపోతుంది అనుకునే మూర□త్వంలో ఉన్న తండా వాసులు వారు.

● సూది మందు వేసేవాడు మందు, బిల్ల ఇచ్చేవాడు... ఎంబిబిఎస్ ."డాక్టర్" అనుకునే అమాయకత్వం వారిది.

● ఈ అమాయకత్వపు ఆలోచనతోనే అరకొర విద్యను అభ్యసంచి ఆర్ఎంపి వైద్యుడిగా అవతారమెత్తిన " బోయ చిరంజీవి" ని ఆశ్రయించింది ఆ బాధిత కుటుంబం.

● పేదల దగ్గర పెద్ద డాక్టర్ గా చలామణి అవుతున్న ఈ ఆర్ఎంపి చిరంజీవి..సూది మందు, జ్యోతి బాయ్ కి గుచ్చేశాడు.

● గంటల వ్యవధిలో ఆ సూది మందు వికటించింది.

● జ్యోతి బాయ్ ఆరోగ్య పరిస్థితి పూర్తిగా క్షీణించింది.

● బిత్తర పోయిన, ఆర్ఎంపి వైద్యుడు చిరంజీవి వెంటనే కళ్యాణదుర్గం ఆర్ డి టి ఆసుపత్రికి రోగిని బదిలాయించాడు.

● అక్కడ వైద్యులు కూడా చేతులు ఎత్తేసి మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి ఆమెను రిఫర్ చేశారు.

● రెండు రోజుల ట్రీట్మెంట్ అనంతరం...అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు కూడా తమ నిస్సహాయతను వ్యక్తం చేస్తూ మెరుగైన వైద్యం కోసం కార్పొ"రేట్" ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు.

● దీంతో బాధిత కుటుంబ సభ్యులు జ్యోతిబాయిని అనంతపురం "సవీర"



ఆసుపత్రికి తరలించారు.

● ప్రాణాపాయ స్థితిలో అక్కడికి చేరుకున్న ఆమెను అనుభవజ్ఞులైన వైద్యులు మెరుగైన చికిత్స అందించినప్పటికీ జ్యోతిబాయ్ ప్రాణాలను నిలబెట్ట లేకపోయారు.

● అక్కడ ఆమె చికిత్స పొందుతూ మరణించింది.

● నకిలీ మందులు ఆమెపై ప్రయోగించడం వల్లే జ్యోతి బాయ్ మృతి చెందినట్లు నిష్ణాతులైన వైద్యులు నిర్ధారించారు.

● మెడికల్ మాఫియా... దళిత, గిరిజనులు,బడుగు బలహీన వర్గాల మారుమూల గ్రామాల ప్రజలను టార్గెట్ చేస్తూ తమ తమ కంపెనీల ఔషధ ప్రయోగాలను చేస్తుందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

● దీనికి పావులుగా మెడికల్ రెప్ లను వాడుకుంటున్నారన్న సందేహాలు బలపడుతున్నాయి.

● ఈ నేపథంలో బాధిత కుటుంబాలను కాంప్రమైజ్ చేసుకోవడానికి సంబంధిత ఆర్ఎంపి వైద్య బృందం ₹5 లక్షల రూపాయలకు పంచాయతీ పెట్టింది.

● వ్యవహారం నడిపించడం కోసం పోలీసులను, గిరిజన బంజారా కుల పెద్దలను ఆశ్రయించింది.

తాయిలాలతో సరిపెట్టాలనుకుంటుంది.

● 2 లక్షల నుంచి ప్రారంభమైన వారి తాయిలాల పాట ₹5 లక్షలకు చేరింది.

● ప్రాణానికి ఖరీదు కడుతున్న అంశాన్ని ఆ తాండావాసులు జీర్ణించుకోలేకపోయారు.

● నకిలీ వైద్యులు నకిలీ మందుల మాఫియా భరతం కట్టి తమలాంటి అమాయక ప్రజలను బలి తీసుకోవద్దంటూ బాధిత కుటుంబం అంటుంది.

● నకిలీ మందులు సరఫరా చేసిన సంబంధిత మెడికల్ ఏజెన్సీ ని, వారికి అన్ని అనుమతులు ఇచ్చిన అధికారులను కఠినంగా శిక్షించాలని బాధిత కుటుంబంతో పాటు గిరిజన, బంజారా సంఘాలు కూడా డిమాండ్ చేస్తున్నాయి.

● బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి.

మెడికల్ మాఫియాను అరికట్టాలి : శివ శంకర్ నాయక్ జి వి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు

మెడికల్ మాఫియాకు బలైన జ్యోతిబాయ్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలి. ఆర్ఎంపి వైద్యుడు బోయ చిరంజీవి, అతనికి సహకరించిన మెడికల్ ఏజెన్సీ, సంబంధిత అధికారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి. బాధిత కుటుంబానికి కోటి రూపాయలు నష్ట పరిహారంగా చెల్లించాలి.

భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలి.

## న్యాయవాది శేషాద్రి మరణానికి కారణమైన సిఐ ని సస్పెండ్ చేయాలని నిరసన వ్యక్తం చేసిన బార్ అసోసియేషన్

కూడేరు, జనవరి 3 (అనంత ప్రభ)

అనంతపురం 3 టౌన్ సిఐ శాంతిలాల్ మరియు సిబ్బందిపై హత్య కేసు నమోదు చేయాలని శుక్రవారం రోజున ఐలాజ్ డిమాండ్ చేస్తూ బార్ అసోసియేషన్ నిరసన ర్యాలీ చేపట్టింది.

సివిల్ వివాదంలో స్టేషన్ కి పిలిపించి తన చాంబర్లో అనంతపురం కు చెందిన సీనియర్ న్యాయవాది బీ.వీ .శేషాద్రిపై అనుచితంగా ప్రవర్తించి ,ఆయన మరణానికి కారణమైన సిఐ పైన మరియు సిబ్బంది పైన హత్య కేసు నమోదు చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ డిమాండ్ చేస్తుంది. సివిల్ వివాదాల్లో జోక్యం చేసుకోకూడదాని ఎన్నోసార్లు అత్యున్నత హైకోర్టు పోలీసులకి ఆదేశాలు జారీ చేసినా తరచూ ఇటువంటి సివిల్ వివాదాల్లో పోలీసుల జోక్యం మితిమీరుతుంది. అనంతపురం సీనియర్ న్యాయవాది శేషాద్రి కేసులో ఇరువర్గాలు నోటీసులు ఇచ్చిపుచ్చుకోవడం జరిగింది. దీనిని పురస్కరించుకొని ఒక తప్పుడు ఫిర్యాదు పై న్యాయవాది శేషాద్రి అతని జూనియర్లు దామోదర్, రామ్మోహన్ లను స్టేషన్ కు పిలిపించి జూనియర్ న్యాయవాదులను చాంబర్ బయట వేచి ఉండమని, వారి సెల్ ఫోన్లు బలవంతంగా తీసుకొని న్యాయవాది శేషాద్రిపై సిఐ శాంతిలాల్ మరియు సిబ్బంది అనుచితంగా, దురుసుగా ప్రవర్తించి ఆయన మరణానికి కారణమయ్యారు .ఈ సంఘటన చాలా దురదృష్టకరం. న్యాయవాదులపైనే ఇటువంటి దాడులకు పాల్పడుతున్న పోలీసులు సామాన్య ప్రజానీకం పట్ల ఎలా ప్రవర్తిస్తారో




ఈ సంఘటన రుజువు చేస్తుంది. అనంతపురం న్యాయవాదుల న్యాయమైన డిమాండ్లకు ఆంధ్ర ప్రదేశ్ ఐలాజ్ మద్దతిస్తుందినీ సీఐ పైన సిబ్బంది పైన హత్య కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తుంది. ఈ సంఘటనపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ చేయాలని డిమాండ్ చేస్తుంది.రాష్ట్రవ్యాప్తంగా ఈ సంఘటనను న్యాయవాదులు ఖండించాలని బుగత శివ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆల్ ఇండియా లాయర్స్ విజ్ఞప్తి చేశారు.

## బడుగు బలహీన వర్గాల చదువుల తల్లి సావిత్రి బాయి -ఘనంగా పూలే జయంతి వేడుకలు







ఉరవకొండ, జనవరి 3 (అనంత ప్రభ)

చదువుల తల్లిగా పేరుపొందిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మహిళలు ఆమె సిద్ధాంతాలను ఆదర్శంగా చేసుకుని అనుసరించాలని శపథం చేశారు.

చదువు అంటే కేవలం ఉన్నత వర్గాల యొక్క ఆస్తి అని ఎస్సీ, ఎస్టీ బీసీ వర్గాలు చదువుకుంటే మైల పడతారని ఆనాటి మనువాద సిద్ధాంతం పై తిరుగుబాటు జెండా ఎగురవేసి ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు చదువులు చెప్పిన మహాత్మారాలు జ్యోతిబాపూలే గారి సుదీర్ఘ పోరాటమే....

ఒకసారి మన దేశంలో పరిశీలిస్తే స్త్రీలకు విద్య నేర్పించి, వివేకవంతుల్ని చేసిన ఘనత సావిత్రీబాయి పూలేకు (1831-1897) దక్కు తుంది. ఆమె మరాఠీ కవయిత్రి, మేధావి మాత్రమే కాదు, భారత్ లో తొలి ఉపాధ్యాయురాలు. భర్త జ్యోతిబా పూలే సహకారంతో ఆమె అంటరానితనం నిర్మూలనకు కృషిచేశారు. 1848లో బ్రాహ్మణేతర జాతుల బాలికల కోసం తొలి పాఠశాలను ప్రారంభించారు. 1873లో సత్యశోధక్ మండల్ ప్రారంభించి ఒక మహోద్యమానికి రూపకల్పన చేశారు. ఆమె తర్వాత అనేక మంది మహిళలు, సంఘసంస్కర్తలు మహిళల అభ్యున్నతి, హక్కుల కోసం పోరాటం చేశారు. మహిళలకు ఓటుహక్కు ఉండాల్సిన అవసరాన్ని 1917లో 'ఉమెన్స్ ఇండియన్ అసోసియేషన్' నొక్కి చెప్పింది. మార్గరెట్ కజిన్స్, అనిబిసెంట్, జినా రాజదాస, దోరీతి వంటివారు ఉమెన్స్ ఇండియన్ అసోసియేషన్ ను పురోగమన దిశలో నడిపించారు. 20వ శతాబ్దంలో ప్రపంచవ్యాప్తంగా పరిస్థితులు మారి వివిధ దేశాల్లో మహిళలకు ఎన్నో హక్కులు లభించాయి.

## సనప జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థి, విద్యార్థినిలకు ప్రిపరేషన్ మెటీరియల్ అందజేత

ఆత్మకూరు, జనవరి 3 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం సనప జడ్పీ హైస్కూల్ పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత,శ్రీరాములు మెటీరియల్ అందించారు.త్వరలో జరిగే పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని, ప్రేపరషన్ కు కావలసిన మెటీరియల్ విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం సుధా,స్కూల్ వైస్ చైర్మన్ నాగేంద్ర,నాగన్న, రఘునాథ్, ఆకుమల నాగరాజు,సూరి, ఉపాధ్యాయ బృందం గట్టు నాగరాజు, లలిత, హరిత, కవిత, చంద్రకళ, ప్రభాకర్,




రామ్మోహన్,మదన్మురళి తదితరులు పాల్గొన్నారు.

## కూటమి అసమర్థ పాలనపై మా పోరాటం - వైఎస్సార్సీపీ

ఉరవకొండ, జనవరి 3 (అనంత ప్రభ)

కూటమి ప్రభుత్వానిది అసమర్థ పాలని వైఎస్సార్సీపీ ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి.అభివర్ణించారు. జిల్లాలో పార్టీ ఐటీ విభాగాన్ని మరింత బలోపేతం చేయాలని తనను కలిసిన నాయకులకు జిల్లా వై యస్ ఆర్ సీపీ అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ అసమర్థ పాలనపై మా పోరాటం కొనసాగుతుందని తెలిపారు..కూటమి ప్రభుత్వం ఏర్పడి అరునెలలోనే లక్షా ఇరవై కోట్ల రూపాయలు అప్పులు చేసి రాష్ట్రం పై పెనుభారం మోపిందని ఆరోపించారు .ఇంటికో ఉద్యోగం ఇస్తాం అని ఇప్పటివరకు ఆ ఊసే ఎత్తకుండా నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లారని ధ్వజ మెత్తారు .ఇప్పటికే వాలంటీర్లను ప్రభుత్వ మద్యం దుకాణం లో పనిచేసే



వాళ్లకు ఆశలు రేపి,హామీలు ఇచ్చి ఎన్నికలు ఐపోగానే పక్కనపెట్టారు .జిల్లా సమస్యలపై పోరాటాలు కొనసాగిస్తామని చెప్పారు..తనపై నమ్మకం ఉంచినందుకు పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డికి అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి కి ఐటి జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ నాయకులు శ్రావణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## ఎన్.హెచ్ 544డి జాతీయ రహదారి పనులను వేగవంతం చేయాలి జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

శింగనమల, జనవరి 3 (అనంత ప్రభ)

ఎన్.హెచ్ 544డి జాతీయ రహదారి పనులను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సింగనమల మండలం కొర్రపాడు - సింగనమల క్రాస్ వద్ద, ముచ్చుకోట అటవీ భాగము మరియు చక్రాయపేట వద్ద నిర్మించనున్న ఫ్లైఓవర్ వద్ద ఎన్.హెచ్ 544డి జాతీయ రహదారి పనులను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎన్.హెచ్ 544డి పనులను ఎలాంటి ఆలస్యం కాకుండా సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీఓ కేశవ



నాయుడు, జాతీయ రహదారి అథారిటీ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ మరియు ఇతర క్షేత్రస్థాయి అధికారులు పాల్గొన్నరు..

## భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు



యాడికి, జనవరి 3 (అనంత ప్రభ)

భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని యాడికి మండల తహసిల్దార్ ప్రతాపరెడ్డి తెలిపారు. శుక్రవారం యాడికి మండల పరిధిలోని ఓబులాపురం గ్రామంలో రెవిన్యూ అధికారుల ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ భూ సమస్యలు ఉంటే వాటిని అర్జీల రూపంలో అందచేయాలని వాటిని వీలైనంత త్వరగా ప్రభుత్వ నిబంధనల మేరకు పరిష్కారం చేయడానికి కృషి చేస్తామని, కావున ఈ రెవిన్యూ సదస్సులను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామ రైతులు, ప్రజలు పాల్గొన్నారు

## అక్రమ మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు




యాడికి, జనవరి 3 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని నారాయణస్వామి కాలనీకి చెందిన నాసరి నారాయణ అనే వ్యక్తి ఇంటి ముందు అక్రమంగా మద్యం బాటిళ్లు అమ్ముతున్నారని సమాచారంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆ వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుండి బెంగళూరు బ్రాండ్ కంపెనీకి చెందిన 15 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకొని, అతనిపై కేసు నమోదు చేసినట్లు సీఐ ఈరన్న తెలిపారు. ఈ సందర్భంగా సిఐ ఈరన్న మాట్లాడుతూ యాడికి మండల పరిధిలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన యెడల వారి పైన చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని, ఎలాంటి అసాంఘిక కార్యక్రమాల గురించి గానీ, గొడవల గురించి గానీ సమాచారం తెలిసిన వెంటనే డయల్ 100 కు గాని, యాడికి పోలీసు వారికి గాని తెలియచేయాలని కోరారు

## కోన ఉప్పలపాడు గ్రామంలో గ్రామ సభ




యాడికి, జనవరి 3 (అనంత ప్రభ)

యాడికి జనవరి 3(అనంత ప్రభ) యాడికి మండల పరిధిలోని కోనఉప్పలపాడు గ్రామంలో గ్రామ సర్పంచు రామలక్ష్మి ఆధ్వర్యంలో పంచాయతీ అధికారులు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామలక్ష్మీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి కోసం గ్రామ సభలు నిర్వహిస్తున్నామని, ఈ గ్రామ సభలో ప్రతి ఒక్కరూ పాల్గొని గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని తెలిపారు, ముఖ్యంగా త్రాగునీరు, సిసి రోడ్లు, పారిశుధ్యముపై గ్రామస్తులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రమీల, టిడిపి నాయకులు రామాంజనేయులు, రామకృష్ణ, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు

## రస్తాలో ఎటువంటి అడ్డంకులు ఏర్పాటు చేయలేదు



యాడికి, జనవరి 3 (అనంత ప్రభ)

యాడికి మండల పరిధిలోని తూట్రాళ్లపల్లి గ్రామంలో రస్తాలో ఎటువంటి అడ్డంకులు ఏర్పాటు చేయలేదని లక్ష్మిరెడ్డి అనే వ్యక్తి ఎంపీడీవో వీర్రాజుకు వినతిపత్రం అందజేశారు. రస్తాను ఆక్రమించి ఎద్దుల బండిని ఉంచానంటూ ఇంటి ఎదురుగా ఉన్న వెంకట నాగిరెడ్డి అనే వ్యక్తి మాపై నిందలు వేసి యాడికి ఎంపీడీవోకి పలుసార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని ఇది వాస్తవం కాదని గతంలో మేము ఇల్లు నిర్మాణం చేసేటప్పుడు ఏడున్నర అడుగుల ఖాళీ స్థలం వదిలామని, ఆ స్థలంలోనే మేము ఎద్దుల బండిని పెట్టుకుంటున్నామని, అధికారులు మా గ్రామంలోకి వచ్చి రస్తాను పరిశీలించి తమకు న్యాయం చేయాలని వినతిపత్రం అందజేశారు

## రెవెన్యూ సదస్సుకు సభ అధ్యక్షులుగా మల్లెల గ్రామ సర్పంచ్ మల్లెలు జగదీష్



ఉరవకొండ, జనవరి 3 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలం చాబాల గ్రామంలో రెవెన్యూ సదస్సుకు సభ అధ్యక్షులుగా మల్లెల గ్రామ సర్పంచ్ మల్లెలు జగదీష్ వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజవర్గ స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్,ధర్మపురి గ్రామ సర్పంచ్ బిందెల సోమశేఖర్ రెడ్డి, తహసిల్దార్ నయాజామాద్, డిప్యూటీ తాసిల్దార్ కేశవరెడ్డి, నరేష్, దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ రాణి, గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజు చంద్రకళ సచివాలయ సిబ్బంది గ్రామ పెద్దలు నారాయణప్ప , పంపపతి, కామాట%శీ% శ్రీనివాసులు, ఈశ్వరయ్య, బండారు సురేష్, వార్డు సభ్యులు, లేపాక్షి గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## సమస్యల వలయంలో చిన్న ముస్తూర్ మో'ఢల్ 'స్కూల్

- మధ్యాహ్నభోజనమా? అధ్వన్న భోజనమా?!
- అపరిశుభ్రత, అభద్రత నడుమ
- కోతుల బెడద
- మౌలిక సదుపాయాల కరవు
- యస్ యఫ్ ఐ విద్యార్థి సంఘం పరిశీలన లో వెల్లడి




ఉరవకొండ, జనవరి 3 (అనంత ప్రభ)

పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా ఆ ఆదర్శ పాఠశాల పనితీరు మారింది. ఉరవకొండ మండలం చిన్న ముస్తూరు ఏపీ మోడల్ స్కూల్లో సమస్యలు వేళ్ళునుకున్నాయి. మధ్యాహ్న భోజనంలో పూర్తిగా నాణ్యత లోపించింది. మధ్యాహ్న భోజన పథకం మరి అద్వానంగా మారిందని విద్యార్థి సంఘం నాయకులు ఆరోపించారు. ఆహార నాణ్యత లోపించిందని విద్యార్థులు గగ్గులు పెట్టిన ప్రధానోపాధ్యాయురాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారంటూ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘ నేతలు ఆరోపించారు. చేసేది లేక విద్యార్థులు తమ ఇళ్ల నుంచి క్యారేజీలు తీసుకొని వస్తున్నారు. ప్రధానోపాధ్యాయురాలు సిబ్బంది పూర్తిగా బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తున్నారంటూ విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థి సంఘం నేతలు తూర్పారబట్టారు.

పాఠశాల ఆవరణంలో కో తులబెడుద అధికమయింది. వారించిన విద్యార్థుల మీద దాడి చేస్తాయని విద్యార్థులు భయ-భ్రాంతులకు గురిచేస్తున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు..

ఈ విషయం విద్యార్థిని, విద్యార్థిలు ప్రధానోపాధ్యాయులు దృష్టికి తీసుకొచ్చినా

చోద్యం చూస్తున్నార%శీ%టూ ఆవేదన వ్యక్తం చేశారు.

ఇక భోజనం తరువాత త్రాగడానికి నీరు లేక ఇక్కట్ల పాలవుతున్నారు.

ప్యూరిఫై వాటర్ ప్లాంట్ ఉన్నప్పటికీ అందులో నీళ్లు రావని ఆరోపిస్తున్నారు, విద్యార్థుల టాయిలెట్లలో కనీసం నీటి సౌకర్యం కూడా లేనటువంటి పరిస్థితి దుస్థితి నెలకొంది.నాడు నేడు పథకం కింద ఎంతో అభివృద్ధి జరిగిందని బిల్డప్ ప్రకటనలుగుప్పించే నాయకులు తక్షణమే సమస్యలు పరిష్కరించాలని లేని పక్షం లో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఎస్ఎఫ్ఐ మండల, అధ్యక్ష కార్యదర్శులు నందు,హరూన్ రషీద్ పేర్కొన్నారు.

## టిడిపి కార్యకర్త మృతిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా



అనంతపురం , జనవరి 3 (అనంత ప్రభ)

టిడిపి కార్యకర్త నాగేంద్ర మృతిపై అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనంతపురం నగరంలోని 10 వ డివిజన్ తెలుగుదేశం పార్టీ బూత్ ఇన్చార్జ్ శంకరమ్మ కుమారుడైన నాగేంద్ర (33) అనే తెలుగుదేశం కార్యకర్త నేడు ఉదయం గుండెపోటుతో మరణించాడు. విషయం తెలిసిన వెంటనే అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వారి కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సోదరులు దగ్గుపాటి రాజా, వ్యక్తిగత సహాయకులు శ్రీరాములు, శ్రీధర్ స్థానిక టిడిపి నాయకులతో కలిసి మృతుడు నాగేంద్రకు నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ తరఫునుండి వారి కుటుంబానికి ఆదుకుంటామని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలియజేశారు. అలాగే తక్షణ సహాయం క్రింద పదివేల రూపాయలను దగ్గుపాటి రాజా ద్వారా అందజేశారు. వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించారు. మాజీ కార్పొరేటర్లు గుర్రం నాగభూషణ, పావురాలు శేఖర్, మాజీ ఎంపీపీ ఇస్మాయిల్ ఆజాద్, ప్రమీల, రాయల్ రమాదేవి తదితరులు నివాళులర్పించారు.

## భూ సమస్యలను పరిష్కరించడమే ప్రధాన లక్ష్యం జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ




శింగనమల, జనవరి 3 (అనంత ప్రభ)

భూ సమస్యలను పరిష్కరించడమే ప్రధాన లక్ష్యంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతోందని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ . శుక్రవారం సింగనమల మండలం పెరవలి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతోందన్నారు. 6.12.2024 నుండి 08.01.2025 వరకు జిల్లాలోని అన్ని గ్రామాలలో భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. గ్రామస్థాయిలో భూ సమస్యలు ఏమున్నాయో చర్చించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అవకాశం ఉన్న సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని, సమస్యలు రస్తా, సరిహద్దులు, వంటి వాటిపై రెవెన్యూ సదస్సులలో గ్రీవెన్స్ వస-త్తున్నాయని, కుటుంబ పరిధిలో భూ సమస్యల పరిష్కారానికి వారు కూడా సహకారం అందించాలన్నారు. ఈ సదస్సులను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు. ఈ సదస్సులలో నిబంధనల మేరకు ప్రతి లబ్ధిదారునికి లబ్ధి చేకూర్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీఓ కేశవ నాయుడు, నియోజకవర్గంలో ప్రత్యేక అధికారి మల్లికార్జునుడు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ జహీర్ అస్లాం, తహసీల్దార్ బ్రహ్మయ్య, ఆయా శాఖల అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో సావిత్రి బాయి పూలే గారి జయంతి



అనంతపురం , జనవరి 3 (అనంత ప్రభ)

సావిత్రి బాయి పూలే గారి జయంతిని పురస్కరించుకుని స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరం నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మొదటగా సావిత్రి బాయి పూలే గారి చిత్ర పటానికి పుష్ప నివాళులు అర్పించారు, అనంతరం సభను ఉద్దేశించి చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ, విద్యతోనే అభివృద్ధి సాధ్యం అని నమ్మి భర్త అడుగుజాడల్లో నడిచి, సామాజిక న్యాయం కోసం, అణగారిన వర్గాల కోసం, మహిళల హక్కుల సాధన కోసం కృషిని మహనీయులు శ్రీమతి సావిత్రి బాయి పూలే గారని కొనియాడారు.ప్రతి ఒక్కరు వారి స్ఫూర్తిని కొనసాగించినపుడే సమాజం అభివృద్ధి చెందుతుంది, సమ-సమాజ స్థాపన సాధ్యమని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీ రామచంద్రా రెడ్డి గారు, ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీ వెంకట సుబ్బయ్య గారు, పరిపాలనాధికారులు మరియు సిబ్బంది పాల్గొనారు.

## హెడ్మాష్టర్ గొర్తి వెంకటస్వామి ఆధ్వర్యంలో మహిళా టీచర్ల దినోత్సవం



ఉరవకొండ, జనవరి 3 (అనంత ప్రభ)

సాంఘిక సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని పాల్తూరు మెయిన్ స్కూల్ హెడ్మాష్టర్ గొర్తి వెంకటస్వామి అన్నారు. ప్రథమ మహిళా టీచర్ సావిత్రిభాయి జయంతిని పాల్తూరు మెయిన్ స్కూల్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. హెడ్మాష్టర్ గొర్తి వెంకటస్వామి ఆధ్వర్యంలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా వేడుకలు చేశారు. సావిత్రిబాయి ఆశయాల సాధనకు సమిష్టిగా కృషి చేయాలని హెడ్మాష్టర్ పిలుపునిచ్చారు. భారతీయ సమాజంలో గొప్ప మార్పులకు సావిత్రీబాయి పూలే పునాది వేశా-రని చెప్పారు. మహిళా విద్యకు ప్రాధాన్యం కల్పించారని, అణచివేతకు గురైన వర్గాలకు న్యాయం అందించేందుకు జీవితాన్ని ఆర్పించారని కొనియాడారు. లింగ వివక్ష, కుల అసమానతలపై ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు.

సావిత్రీబాయి ఆశయాల సాధనకు పౌరసమాజం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఆడబిడ్డలకు అన్ని రంగాల్లో ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు వీలుగా వారిలో నైపుణ్యాల వృద్ధికి పలు కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. మహిళలను విద్యావంతులను చేయడానికి సావిత్రిబాయి పూలె ఎంతో శ్రమించారని, ఆమె త్యాగానికి, కృషికి గుర్తింపుగా సావిత్రి భాయి జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ఏటా ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా సావిత్రిభాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేకు కోసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫుట్బాల్ పోటీల్లో జాతీయ స్థాయిలో రాణిస్తున్న అనుష కి అభినందనలు



ఆత్మకూరు, జనవరి 3 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ చదువుతూ మరియు ఆర్డిటి సమస్త ద్వారా కోచింగ్ తీసుకుంటూ జాతీయస్థాయిలో ఫుట్బాల్ రాణిస్తున్న మందల అనూష కు వాల్మీకి మహర్షి చల్లని దీవెనల వల్ల ఇలాగే జాతీయ అంతర్జాతీయ క్రీడాలలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మన రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలం ఆత్మకూరు గ్రామాన్ని రాష్ట్ర స్థాయిలో అంతరాష్ట్ర స్థాయిలలో అమ్మానాన్నలు గురువులకు మన గ్రామానికి గర్వకారణం కావాలని కోరుకుంటూ మనస్ఫూర్తిగా దేవుని ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ సూర్యనారాయణ చారి రాష్ట్ర

## ఆర్ యం పి క్లినిక్ ను సీజ్ చేసిన డి యం హెచ్ ఓ డా ఈ బి దేవి



అనంతపురం , జనవరి 3 (అనంత ప్రభ)

బ్రహ్మసముద్రం మండలం రాయలప్ప దొడ్డి గ్రామానికి చెందిన జ్యోతి బాయ్ అను మహిళ ఫివర్ మరియు వళ్ళు నొప్పుల తో గుమ్మగట్ట మండలం భూపసముద్రం గ్రామంలో ఉన్న ఆర్ యం పి దగ్గరికి చికిత్స కోసం వెళ్లగా వారు ఇచ్చిన ఇంజక్షన్ వికటించడం తో అనంతపురం లో ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మరణించినట్టు విషయం తెలిసిన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా ఈ బి దేవి తమ సిబ్బందితో భూపసముద్రం వెళ్లి ఆర్ యం పి క్లినిక్ ను సీజ్ చేసినట్లు

డి యం హెచ్ ఓ ఒక ప్రకటనలో తెలిపారు , ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ యం పి లు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ప్రథమ చికిత్సలు మాత్రమే అందించాలని

నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు ,

## జిల్లా కలెక్టర్ కి నూతన సంవత్సర శు భాకాంక్షలు



అనంతపురం , జనవరి 3 (అనంత ప్రభ)

ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు మాదిగ మరియు వీరి కమిటీ సభ్యులు అంతా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు జిల్లా కలెక్టర్ గారికి మరియు ప్రజాప్రతినిధులకు మాజీ ప్రజా ప్రతినిధులకు ఏ విధంగా దేశంలో ఉండబడిన ప్రజానీకానికి అధికారులకు అనధికారులకు 2025 కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ అదేవిధంగా జిల్లా కలెక్టర్ అనంతపురం పరిసరాల్లో ఉన్నటువంటి ఎస్సీ కాలనీలో అభివృద్ధి పథంలో తెచ్చే విధంగా చరోచూపాలని కలెక్టర్ గారిని కోరడం జరిగినది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ రజినీకాంత్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు జిల్లా కన్వీనర్ నక్క ఆంజనేయులు మల్లేష్ సునీల్ నరసింహుడు తదితర నాయకులు పాల్గొనడం జరిగినది

## జిల్లా కలెక్టర్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కుంటిమద్ది ఓబులేసు



అనంతపురం , జనవరి 3 (అనంత ప్రభ)

ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు మాదిగ మరియు వీరి కమిటీ సభ్యులు అంతా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు జిల్లా కలెక్టర్ గారికి మరియు ప్రజాప్రతినిధులకు మాజీ ప్రజా ప్రతినిధులకు ఏ విధంగా దేశంలో ఉండబడిన ప్రజానీకానికి అధికారులకు అనధికారులకు 2025 కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ అదేవిధంగా జిల్లా కలెక్టర్ అనంతపురం పరిసరాల్లో ఉన్నటువంటి ఎస్సీ కాలనీలో అభివృద్ధి పథంలో తెచ్చే విధంగా చరోచూపాలని కలెక్టర్ గారిని కోరడం జరిగినది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ రజినీకాంత్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు జిల్లా కన్వీనర్ నక్క ఆంజనేయులు మల్లేష్ సునీల్ నరసింహుడు తదితర నాయకులు పాల్గొనడం జరిగినది



# ప్రేమలు పెళ్లిళ్లు.. విద్యార్థి సంఘాల నాయకులు

## -మైనర్ వివాహం చేసుకున్న విద్యార్థి సంఘం నాయకుడు

ఉరవకొండ, జనవరి 3 (అనంత ప్రభ)

పెళ్లంటే నూరేళ్లపంట. అది పండాలి కోరుకున్న వారి ఇంట అన్న ఆర్యోక్తి ఉంది. ముఖ్యంగా పెళ్లిళ్లు రెండు రకాలు. ఒకటి పెద్దలు కుదిర్చిన పెళ్లి. రెండవది ప్రేమ పెళ్లి. ప్రేమ, దోమ అనేది కేవలం ఆకర్షణ మాత్రమే. మోజు తీరాక వదిలివేయటం. గొడవలు ఘర్షణలకు దారి తీయటం సహజం. అదే ఇరువురి పెద్దల అంగీకారంతో జరిపించిన పెళ్లి పది కాలాలపాటు చక్కగా నిలుస్తోంది.

పెళ్లిళ్లు స్వర్గంలో జరుగుతాయి అనేది పెద్దల ఉవాచ. అయితే ఉరవకొండలో మాత్రం అందుకు భిన్నంగా సాగుతోంది. తద్వారా పెద్దల మధ్య స్పర్థలు, గొడవలకు తెర లేపు తున్నారు.

ముఖ్యంగా విద్యార్థి సంఘాల నాయకులు, అదీ వామపక్ష భావజాలం కలిగిన సంఘాల నేతల తీరు చట్ట వ్యతిరేకంగా ఉంది. చదువు పోరాడు అనే నినా దానికి వారు స్వస్తి పలికి ప్రేమ పెళ్లిళ్లకు ఒడిగట్టడంతో వారు విద్యార్థి సమస్యలు సాధనకు త్రిలోద కాలు

ఇ స్తున్నారు.

వారం రోజుల క్రితం ఉరవకొండ పట్టణానికి చెందిన రెవల్యూషనరీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి ఓ వెనుక బడిన సామాజిక వర్గానికి చెందిన మైనర్ ను వివాహం చేసుకున్న ఘటన ఫోటోలు, సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. మహిళలు చట్టాలపై ఇటీవల ఆయన ఓ



గిరిజన విద్యార్థి సమాఖ్య నాయకునితో కలిసి సదస్సు నిర్వహించారు. కొద్ది రోజులకే మైనర్ను వివాహం చేసుకొని విమర్శలు మూటగట్టుకున్నారు. ఆయనకు ఇదివరకే పెళ్లయింది. అయితే తిరిగి మైనర్ ను వివాహం చేసుకున్నారు. హిందూ వివాహ చట్ట ప్రకారం బహు భార్యత్వం చట్ట వ్యతిరేకం. మొదటి భార్యనుండి విడాకులు తీసుకోకుండా రెండో వివాహం చేసుకున్నట్లయితే చట్టరీత్యాశిక్షార్హులు . ఈ మేరకు ఏడు సంవత్సరాల శిక్షకు అర్హులు. కాగా మైనర్ వివాహం చేసుకోవటం చట్ట వ్యతిరేకందీనికి ఆయన శిక్షార్హులు.

గతంలో గిరిజన విద్యార్థి సమాఖ్య అధ్యక్షులు సైతం ఓ వెనుకబడిన వర్గానికి చెందిన వ్యక్తిని కులాంతర వివాహం చేసుకొని చిన్న చితక గొడవలతో పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతున్నారు. అలాగే ఏబీవీపీ విద్యార్థి విభాగానికి చెందిన ఓ నాయకుడు సైత%శీ% కులాంతర వివాహం చేసుకున్నారు.

కులాంతర, మతాంతర వివాహాలు చేసుకున్న విద్యార్థి సంఘాల నాయకులు కొందరైతే, ఏకంగా చట్ట వ్యతిరేకంగా మైనర్ను వివాహం చేసుకొని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారు. మైనర్ వివాహం కూడదనే విషయాలు అటు శిశు సంక్షేమ అధికారికి, ఇటు పోలీసులకు పట్టదా అని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు.

వామపక్ష భావజాలం కలిగిన ఓ పార్టీ నాయకుడు సైత%శీ% తన కుమారునికి చట్ట వ్యతిరేకంగా మైనర్ వివాహం జరిపించిన ఘటనపై ఎస్పై కౌన్సిలింగ్ ఇచ్చారు. మరి అలాంటిదే పునరావృతం జరిగిన సంఘటనపై ఇప్పటివరకు అధికారులు స్పందించలేదు. ఏం చర్యలు తీసుకుంటారో వెయిట్ అండ్ సీ.

మునుముందు విద్యార్థి సంఘాల నేతలు ఆదర్శంగా నిలబడాలి అనే అలాగే చదువుకునే విద్యార్థి సంఘాల నేతలు ప్రేమ పెళ్లిళ్లు కూడదని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు

# అర్హులందరికీ సదరం సర్టిఫికేట్లు అందించాలి

## కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి, జనవరి 3 (అనంత ప్రభ)

అర్హులందరికీ సదరం సర్టిఫికేట్లు అందించాలి అనికలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని శుక్రవారం మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలో దీర్ఘకాలిక వ్యాధులతో మంచం పట్టి రూ. 15వేలు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పొందుతున్న వారి ధ్రువీకరణ పత్రాలను

నిశితంగా పరిశీలించాలని అంశంపై ముందస్తు ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చక్రాల కుర్చీలో, మంచానికి పరిమితమై నడవలేని స్థితిలో ఉన్న 15.000/( పది హేనువేలరూపాయలు) పెన్షన్ తీసుకుంటున్న లబ్ధిదారుల సదరం సటిఫికేట్పురిశీలనకొరకు జిల్లా స్థాయిలో స్పెషలిస్ట్ డాక్టర్స్ తో వైద్య బృందాలను

ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు అర్హులయిన, అనర్హులను గుర్తించడానికి మైక్రో యాక్ష న్ ప్లాన్ తయారుచేసి టీములుగా ఏర్పాటు చేసుకొని వారానికి మూడు రోజులు క్షేత్రస్థాయిలో టీములు ఏర్పాటు చేసుకోవాలని

వైద్య ఆరోగ్యశాఖ డి.ఆర్.డి.ఏ. పంచాయితీ రాజ్, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, తదితర శాఖల ఆధ్వర్యములో ఈ కార్యక్రమం నిర్వహించడా నికి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.



ముందుగా ఒక డివిజన్ను వెరిఫికేషన్ ప్రారంభించాలి పూ-ర్తయిన తర్వాత మరొక డివిజన్ను ప్రారంభించాలి. మొదటి ధృవీకరణ పుట్టపర్తి డివిజన్తో ప్రారంభించాలి. ప్రారంభమవుతుంది

పెన్షన్ల ధృవీకరణ అత్యధిక లబ్ధిదారుల సచివాలయం నుండి ప్రారంభమవుతుంది.

తేదీ వారీగా మరియు బృందం వారీగా జట్టు మ్యాపింగ్ డేటాను సమర్పించాలి.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, జడ్పీ డిప్యూటీ సీఈవో వెంకటసుబ్బయ్య, డిఆర్డిఏ పిడి నరసయ్య, డి ఎం ఎం హెచ్ ఓ ఫిరోజ్ బేగం, డి సి హెచ్ ఓ తిపేంద్ర నాయక్, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి, డిప్యూటీ డి ఎం హెచ్ఓ, డాక్టర్ మంజువాణి, పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద తదితరులు పాల్గొన్నారు...







# మలబద్ధకంతో ముప్పుతిప్పలు పడుతున్నారా? ఈ ఆయుర్వేద చిట్కాలు పాటించండి

## త్రిఫల చూర్ణం

మలబద్ధకం నుంచి ఉపశమనాన్ని కలిగించే అత్యంత ప్రభావవంతమైన ఆయుర్వేద నివారణల్లో త్రిఫల చూర్ణం ఒకటి. వేడి నీటిలో దీన్ని కలుపుకుని త్రిఫల టీని తయారుచేసుకోవచ్చు. అర టీ స్పూన్ ధనియాలు, పావు టీ స్పూన్ యాలకులు పొడి చేసుకుని త్రిఫల చూర్ణంతో పాటు ఒక గ్లాసు నీటిలో కలుపుకుని తాగొచ్చు. పేగు కదలికలు బాగుండేలా చేస్తుంది.

వేయించిన సోంపు గింజలు

ఒక గ్లాసు గోరు వెచ్చని నీటిలో ఒక టీ స్పూన్ వేయించిన లేదా పొడి చేసిన సోంపు గింజలు కలపాలి. వీటిని తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగవుతుంది. ఆరోగ్యకరమైన పేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. గ్యాస్ట్రిక్ ఎంజైమ్ లను ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది.

## బేల్ పండు గుజ్జు

వెలగక్కాయని బేల్ పండు అని కూడా పిలుస్తారు. ఇది మలబద్ధకం సమస్యని నివారిస్తుంది. సాయంత్రం భోజనానికి ముందు అరకప్పు బేల్ పండు గుజ్జు, ఒక టీ స్పూన్ బెల్లం కలిపి తినాలి. బేల్ రసంలో కొద్దిగా చింతపండు నీళ్ళు, బెల్లం కలిపి షర్బత్ లాగా చేసుకుని తీసుకోవచ్చు. డయాబెటిక్ బాధితులైతే ఈ పండు తినే ముందు వైద్యుని సలహా తీసుకోవాలి. ఇది ఎక్కువ మోతాదులో తీసుకోకూడదు. ఎందుకంటే కడుపుని మరింత ఇబ్బంది పెడుతుంది.

# డయాబెటిస్ ఉన్నవారు పరగడుపున ఖాళీ పొట్టతో తినాల్సిన ఫుడ్స్ ఇవే




రోజంతా శరీరం ఉత్తేజంగా పని చేయాలంటే పరగడుపున తినే ఆహారం ముఖ్య పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారు అల్పాహారం విషయంలో చాలా జాగ్రత్తలు పాటించాలి. వారు పొట్ట నిండడమే కాదు, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలో నెమ్మదిగా విడుదల చేసే ఆహారాలను ఎంపిక చేసుకోవాలి. అల్పాహారంలో షుగర్ స్థాయిలను అధికంగా చేసే ఫుడ్ ను తింటే రోజంతా ఇబ్బంది పడాల్సి వస్తుంది. మధుమేహం ఉన్నవారు ఉదయానే రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను అధికంగా కలిగి ఉండే అవకాశం ఉంది. ఎందుకంటే మన కాలేయం అదనపు గ్లూకోజ్‌ని ఉత్పత్తి చేస్తుంది. మీకు దాహంగా అనిపించినా, అతిగా మూత్ర విసర్జన చేసినా, ఉదయాన్నే చూపు మందగించినట్టు అనిపించినా... మీ రక్తంలో చక్కెర స్థాయిలు అధికంగా ఉన్నట్టు లెక్క. కాబట్టి ఆహార పరంగా జాగ్రత్తలు తీసుకోవాలి. పరగడుపునే తినాల్సిన సూపర్ ఫుడ్స్ ఇవే.

1. ఉదయాన పరగడుపున ఒక స్పూను ఆవు నెయ్యిలో చిటికెడు పసుపు పొడి కలుపుకొని తినేయాలి. ఇది మీ రక్తంలో చక్కెర స్థాయిలను పెరగకుండా రోజంతా కాపాడడంలో ముందుంటుంది. అలాగే తీపి పదార్థాలు తినాలన్న కోరికలను కూడా నియంత్రిస్తుంది. నెయ్యి పొట్ట నిండిన భావనను పెంచితే, పసుపు శరీరంలో ఇన్ఫ్లమేషన్ ను తగ్గిస్తుంది.

2. ఒక టేబుల్ స్పూన్ ఆపిల్ సిడర్ వెనిగర్ తాగిన మంచిదే. లేదా ఒక స్పూన్ ఉసిరి రసం తాగిన ఉత్తమమే. ఇది లేకుంటే గ్లాసు నీటిలో నిమ్మరసం కలిపి పరగడుపున తాగేయండి. ఈ ద్రావకాలు శరీరంపై ఆల్కలైజింగ్ ప్రభావాన్ని చూపిస్తాయి. శరీరాన్ని ఆల్కలీన్‌గా ఉంచడానికి ఈ ద్రవ పదార్థాలను ఎంచుకోవచ్చు.

3. దాల్చిన చెక్క వల్ల మధుమేహులుకు ఎంతో ఉపయోగం. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే ఒక మసాలా. రోజంతా రక్తంలో చక్కెర స్థాయిలు నిర్వహించడానికి ఇది ఎంతో సహాయపడుతుంది. దాల్చిన చెక్కతో టీ చేసుకుని తాగితే మంచిది.

4. మెంతి నీరు మధుమేహులకు నిజంగానే సూపర్ ఫుడ్. దీన్ని తీసుకోవడం వల్ల శరీరం కార్బోహైడ్రేట్లను శోషించుకోకుండా కాపాడుతుంది. ఒక టీ స్పూన్ మెంతి గింజలను రాత్రంతా నానబెట్టి ఉదయం లేచాక ఆ నీటిని తాగేయాలి. ఆ గింజలను కూడా నమిలి మింగేయాలి. ఇలా నెల రోజులు చేస్తే చాలు పూర్తిగా అదుపులోకి వచ్చేస్తుంది.

# వారానికోసారి బాడీ మసాజ్ చేయించుకుంటే ఈ సమస్యలన్నీ మాయం

మనదేశంలో బాడీ మసాజ్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయి. కానీ వాటికి వెళ్లే వారి సంఖ్య తక్కువే. కేవలం ధనవంతులు మాత్రమే బాడీ మసాజ్ సెంటర్లకు వెళుతూ ఉంటారు. బాడీ మసాజ్ అంత అవసరం లేదని అనుకుంటూ ఉంటారు చాలామంది. నిజానికి బాడీ మసాజ్ మన శరీరానికి చాలా అవసరం. ఇది ఎన్నో ఆరోగ్య సమస్యలను కట్టడి చేస్తుంది. వారానికి ఒక్కసారి బాడీ మసాజ్ చేయించుకున్నా చాలు, ఎన్నో శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.



%ఒత్తిడి

మసాజ్ చేయడం వల్ల శరీరంలోని కార్టిసాల్ హార్మోన్ స్థాయిలు తగ్గుతాయి. ఈ కార్టిసోల్ హార్మోన్ వల్లే ఒత్తిడి అధికంగా అనిపిస్తుంది. మనకి ఏదైనా ఒత్తిడిగా అనిపించింది అంటే శరీరంలో కార్టిసోల్ హార్మోన్ ఉత్పత్తి అవుతోందని అర్థం. ఈ హార్మోన్స్ స్థాయిలను తగ్గించడం ద్వారా ఒత్తిడి, మానసిక ఆందోళనలను అదుపులో ఉంచవచ్చు. ఫలితంగా మనసు శరీరం, రిలాక్స్ గా ఉంటాయి.

కండరాల నొప్పి

బాడీ మసాజ్ చేయడం వల్ల శరీరం మొత్తం రక్తప్రసరణ సవ్యంగా జరుగుతుంది. శరీరానికి ఆనందాన్,ని ప్రశాంతతను అందించే ఎండార్ఫిన్ హార్మోను విడుదల చేయడానికి బాడీ మసాజ్ సహకరిస్తుంది. దీనివల్ల కండరాల ఒత్తిడి, నొప్పి తగ్గుతాయి. ఇది శారీరక ఆరోగ్యానికి మంచిది.

నిద్ర కోసం

నిద్రపోయే ముందు మసాజ్ చేయించుకుంటే ఎంతో ప్రశాంతంగా నిద్ర పడుతుంది. బాడీ మసాజ్ చేయించుకున్న వారికి నిద్ర నాణ్యత ఎక్కువ. శరీరం, మనసు రెండూ ప్రశాంతంగా ఉంటాయి. కనుక నిద్ర కూడా సంపూర్ణంగా పడుతుంది. ఆందోళన, ఒత్తిడి లాంటివి ఉండవు.

రోగనిరోధక శక్తికి

బాడీ మసాజ్ చేయడం వల్ల రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుంది. ఇవి ఒత్తిడి హార్మోన్ ను తగ్గించడమే కాదు తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచుతాయి. తెల్ల రక్త కణాల సంఖ్య పెరగడం వల్ల మన రోగనిరోధక వ్యవస్థ సమర్థంగా పనిచేస్తుంది. తక్కువ అనారోగ్యాలకి గురవుతారు. అందుకే వారానికి ఒకసారైనా కచ్చితంగా మసాజ్ చేయించుకోవాలి.

అలసట తగ్గి...

బాడీ మసాజ్‌లు వారానికి రెండు లేదా మూడుసార్లు చేయించుకుంటే మానసికంగా అలసట తగ్గుతుంది. మెదడుకు రక్త ప్రవాహం పెరుగుతుంది. దీనివల్ల ఆలోచనల్లో, నిర్ణయాల్లో స్పష్టత పెరుగుతుంది. దృష్టి మెరుగుపడుతుంది. ఉత్పాదకత, సృజనాత్మకత లాంటివి పెరుగుతాయి.

ఆపరేషన్ చేయించుకున్నాక శరీరం మొత్తం మళ్లీ సవ్యంగా రక్తప్రసరణ చేయడానికి బాడీ మసాజ్ ఉపయోగపడుతుంది. గాయాల వల్ల కలిగే నొప్పి నుంచి ఈ మసాజ్ ఉపశమనం లభిస్తుంది.

# డ్రైఫ్రూట్స్ చిక్కీ ఇంట్లోనే ఇలా చక్కగా చేసేయండి

**కావాల్సిన పదార్థాలు, బాదం పప్పులు - పదిహేను**
**జీడిపప్పులు - పది, పిస్తా పప్పులు - పది**
**గుమ్మడి గింజలు - మూడు స్పూన్లు, ఎండు నల్ల ద్రాక్షలు - పది**
**నువ్వులు - నాలుగు స్పూన్లు, బెల్లం తురుము - ఒక కప్పు**
**నీళ్లు - సరిపడా, నెయ్యి - ఒక చెంచా**

కావాల్సిన పదార్థాలు

1. బాదం పప్పులు, జీడిపప్పులు, పిస్తాలు, ఎండు నల్లద్రాక్షలు సన్నగా తరుక్కోవాలి.
2. స్టవ్ మీద కళాయి పెట్టి డ్రై ఫ్రూట్స్‌ని వేయించి తీసి పక్కన పెట్టుకోవాలి.
3. ఇప్పుడు అదే కళాయిలో ఒక చెంచా నెయ్యి వేయాలి. అందులో ఒక కప్పు బెల్లం, కాస్త నీరు వేసి బాగా కలుపుకోవాలి.
4. బెల్లం పాకం వచ్చేలా తయారయ్యాక అందులో ముందుగా వేయించిపెట్టుకున్న నట్స్ తో పాటూ, వేయించిన నువ్వులు, గుమ్మడి గింజలు కూడా వేసి బాగా కలపాలి.
5. ఒక పళ్లానికి అడుగున నెయ్యి రాసి అందులో ఈ మిశ్రమాన్ని పోయాలి.
6. కాస్త గోరువెచ్చగా ఉన్నప్పుడు ముక్కలుగా చాకుతో కోసి, ఎండాక ముక్కలు తీసి ఒక డబ్బాలోదాచుకోవాలి. అంతే పోషకాల చిక్కీ రెడీ అయినట్టే.


చలికాలంలో డ్రైఫ్రూట్స్ తినడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఈ కాలంలోనే రోగనిరోధక శక్తి తగ్గుతుంది. డ్రై ఫ్రూట్స్ తినడం వల్ల ఆ శక్తి పెరుగుతుంది. ఈ సీజన్లో వచ్చే ఎన్నో అనారోగ్యాలకు ఇవి చెక్ పెడతాయి. ఫ్యాటీ యాసిడ్లు, ప్రొటీన్లు, ఫైబర్, విటమిన్ అధికంగా ఉంటాయి. శరీరంలో రక్తప్రసరణను, హిమోగ్లోబిన్ స్థాయిలను మెరుగుపరుస్తాయి. వీటిలో ఫ్లేవనాయిడ్స్, యాంటీ యాక్సిడెంట్లు క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకుంటాయి. ఫ్రీరాడికల్స్ తో పోరడతాయి.

AP 4PG 04 12 2025 SATURDAY qxp_Layout 1 03-01-2025 10:30 PM Page 4



# నా షేప్‌లతోనే షేక్ చేస్తా అంటున్న మృణాల్.. ఒకప్పుడు వణికిపోయేదట





ఒక్క నార్త్‌లోనే కాకుండా సౌతిండియన్ సినిమా దగ్గర కూడా మంచి ఫేమ్ ఉన్న హీరోయిన్స్ ఒకింత తక్కువే ఉంటారని చెప్పాలి. కెరీర్‌లో తొలుత హిందీ ఇండస్ట్రీలో పరిచయం అయ్యినప్పటికీ తెలుగులో వచ్చి సూపర్ సక్సెస్ అయ్యిన హిందీ బ్యూటీల లిస్ట్ తీస్తే ఈ మధ్యకాలంలో ఒక్క మృణాల్ ఠాకూర్ తప్ప మరో పేరు కనిపించదు. ఇలా మృణాల్ తెలుగులో అడుగు పెట్టిన మొదటి సినిమాతోనే స్టార్ అయ్యిపోయింది. తన మార్క్ ప్రెజెన్స్ అందంతో "సీతారామం"లో తెలుగు ప్రేక్షకులను అలరించింది. అయితే ఇందులో ఎంతో హోమ్లీగా కనిపించినప్పటికీ మృణాల్ ఠాకూర్‌లో యువతని రెచ్చగొట్టే హాట్ షేడ్ కూడా ఉంది. ఆ సినిమా తర్వాత మృణాల్ ఇచ్చిన అందాల విందు కూడా అంతా ఇంతా కాదు. ఇలా మృణాల్ ఠాకూర్ తన సోషల్ మీడియాలో పెట్టె పలు హాట్ పిక్స్ ఇంటర్నెట్‌ని షేక్ చేస్తాయి.

అయితే తనపైనా బాడీ షేమింగ్ సహా పలు విమర్శలు లేకపోలేదు. మృణాల్ ఠాకూర్ స్కిన్, తన ఆకృతిపై చాలా కామెంట్స్ సోషల్ మీడియాలో గతంలో వచ్చాయి. కానీ నెమ్మదిగా దానినే మృణాల్ ప్లస్ గా మార్చేసుకుంది. మరి ఇటీవల ఆమె పాల్గొన్న పాడ్ కాస్ట్ నుంచి తన ఇంట్రెస్టింగ్ కామెంట్స్ ఇపుడు వైరల్ అవుతున్నాయి. తాను బ్యూటీ స్టాండర్డ్స్‌ని మారుస్తానని స్ట్రాంగ్‌గా చెబుతుంది.

అదెలా అంటే నా బాడీ కర్వ్స్ తోనే మారుస్తా అని చెబుతుంది. గతంలో నా బాడీ విషయంలో కొన్ని రకాల డ్రెస్‌లు వేసుకోవాలి అంటే చాలా భయపడేదాన్ని కానీ ఇపుడు దానినే ప్లస్‌గా చేసుకుంటున్నాను. ప్రతీ భారతీయ మహిళ ఇండియా రోడ్స్‌పై నడిచేటప్పుడు చాలా అందంగా మంచి ఆకృతితో కనిపిస్తారు. సో అలానే తాను కూడా తన షేప్స్ తోనే బ్యూటీ స్టాండర్డ్స్ ని మారుస్తానని బలంగా చెబుతుంది.

దీనితో తన అందాల విషయంలో చేసిన కామెంట్స్ ఇపుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడమే కాకుండా తన దమ్ము చూసి తన ఫ్యాన్స్ కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఇదిలా ఉండగా ఈ ఏడాదిలో రెండు తెలుగు సినిమాలు ది ఫ్యామిలీ స్టార్‌లో హీరోయిన్‌గా కనిపించగా నెక్స్ట్ రెబల్ స్టార్ ప్రభాస్ భారీ చిత్రం కల్కి 2898 ఏడీలో చిన్న క్యామియో పాత్ర కూడా చేసింది.

ఇవి కాకుండా లేటెస్ట్‌గా యంగ్ హీరో అడివి శేష్ సరసన "డెకాయిట్"లో ఓ సీరియస్ రోల్‌లో మృణాల్ చాలా కాలం తర్వాత కనిపించబోతుంది. ఇదిలా ఉండగా తెలుగు సినిమాలు మాత్రమే కాకుండా హిందీలో కూడా పలు సినిమాలలో మృణాల్ నటిస్తోంది. అలాగే రెబల్ స్టార్ ప్రభాస్ సరసన ఓ సినిమా చేస్తుంది అన్నట్టుగా ఫిలింనగర్ టాక్ వచ్చింది కానీ అవి నిజం కాదని తేలిపోయాయి.




# బ్లూ కలర్ డ్రెస్‌లో రకుల్ స్టన్నింగ్ లుక్..



సాధారణంగా ఆర్మీ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న కుటుంబంలో అంతా ఎంత స్ట్రిక్ట్‌గా ఉంటారో తెలిసిందే. అలాంటి ఫ్యామిలీ నుంచి వచ్చి టాప్ హీరోయిన్‌గా ఎదిగారు రకుల్ ప్రీత్ సింగ్. ఇండస్ట్రీలో అడుగుపెట్టిన అనతికాలంలోనే స్టార్ హీరోయిన్ స్టేటస్ అందుకున్నారు రకుల్. ప్రస్తుతం తెలుగు తెరకు దూరంగా హిందీలోనే తన అదృష్టం పరీక్షించుకుంటున్నారు. తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

10 అక్టోబర్ 1990న పంజాబీ సిక్కు కుటుంబంలో న్యూఢిల్లీలో జన్మించారు రకుల్ ప్రీత్ సింగ్. ఆమె తండ్రి కుల్వీందర్ సింగ్ ఆయన ఆర్మీలో ఆఫీసర్.. తల్లి రాజేందర్ కౌర్. ధౌలా కౌన్‌లోని ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో ప్రాథమిక విద్యాభ్యాసం, ఢిల్లీలోని జీసస్ అండ్ మేరి కాలేజీలో మ్యాథమేటిక్స్‌లో డిగ్రీ పూర్తి చేశారు రకుల్. క్రమశిక్షణ, సమయపాలన, కష్టపడే తత్వాన్ని తన పేరెంట్స్ నుంచే నేర్చుకున్నానని రకుల్ ఎన్నో వేదికలపై తెలిపారు ఈ ముద్దుగుమ్మ. వారే తనకు ఇన్స్పిరేషన్ అని.. జీవితంలో అనుకున్నది సాధించడానికి తనను వెన్నుతట్టి ప్రోత్సహించారని తన తల్లిదండ్రుల గురించి గొప్పగా చెబుతుంటారు.

అందరూ నటనపై ఆసక్తితోనో, ప్యాషన్‌తోనో సినీ పరిశ్రమలో అడుగుపెడుతుంటారు. అయితే రకుల్ మాత్రం కేవలం పాకెట్ మనీ కోసం ఇండస్ట్రీలో అడుగుపెట్టారట. తొలుత కన్నడంలో గిల్లి సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన రకుల్.. తర్వాత మోడలింగ్‌లో దుమ్మురేపారు. సందీప్ కిషన్ హీరోగా నటించిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ మూవీతో తెలుగువారిని పలకరించారు . ఈ సినిమాలో ఆమెకు నేమ్ అండ్ ఫేమ్ వచ్చింది . వచ్చిన ప్రతి అవకాశాన్ని అందుకుంటూ టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వెలుగొందారు. చిన్నా, పెద్దా అందరికీ రకుల్ ప్రీత్ సింగే హీరోయిన్‌గా కావాలి అన్నంతగా బలమైన ముద్రవేశారు.

టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్‌లలోనూ ఛాన్స్‌లు పట్టేసింది రకుల్. తన సంపాదనను తెలివిగా పలు వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టి రెండు చేతులా సంపాదిస్తున్నారు. బాలీవుడ్ నటుడు, నిర్మాత అయిన జాకీ భగ్నానితో కొన్నాళ్లు డేటింగ్ చేసిన రకుల్ ప్రీత్ సింగ్ ఆయనను పెళ్లాడారు. ప్రస్తుతం హిందీలో దే దే ప్యార్ దే 2లో నటిస్తున్నారు. అన్షుల్ శర్మ దీనికి దర్శకుడు కాగా వచ్చే ఏడాది మార్చిలో ఈ సినిమాను రిలీజ్ చేయనున్నారు.

# రష్మిక మందన్నపై మహేష్ ఫ్యాన్స్ ఫైర్ .. అంతలా ఏం చేసిందంటే..





ఇప్పుడు ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్ ఎవరైనా ఉన్నారు అంటే అది ఖచ్చితంగా నేషనల్ క్రష్ రష్మికా మందన్నానే అని చెప్పాలి. కాగా రష్మికా వరుస సెన్సేషనల్ హిట్స్‌తో తెలుగు మార్కెట్‌లోనే కాకుండా పాన్ ఇండియా లెవెల్లో పలు సినిమాలు చేస్తూ ఫుల్ గా బిజీగా ఉంది.

కాగా రష్మిక హీరోయిన్‌గా బాగానే సెటిల్ అయ్యినప్పటికీ మిగతా హీరోయిన్స్ నుంచి వేరు చేసేలా మంచి స్టార్డం ఉన్నప్పటికీ.. అదే ఇతర హీరోయిన్స్ నుంచి ఈమెని మరో విషయంలో కూడా సెపరేట్ చేస్తుంది. రష్మికకి సినీ పరిశ్రమలో ఎన్ని హిట్స్ తో మంచి ట్రాక్ రికార్డు ఉందో అదే విధంగా సోషల్ మీడియాలో కూడా పలు ట్రోల్స్, విమర్శలను తాను ఎప్పటి నుంచో ఎదుర్కొంటూ వస్తుంది.

తన లుక్స్ పరంగా కూడా ట్రోల్స్ పడేవి. రీసెంట్ గానే పుష్ప 2 ప్రమోషన్స్ లో తన లుక్ చూసి చాలా మంది మైఖేల్ జాక్సన్ లా ఉందంటూ కామెంట్స్ చేశారు. ఈ తర్వాత పీలింగ్స్ సాంగ్ లో తన హాట్ చూసి కూడా చాలా కామెంట్స్ వచ్చాయి. ఇలా రష్మిక విషయంలో మాత్రం ఎప్పటికపుడు ఏదొక అంశం సోషల్ మీడియాలో హైలైట్ అవుతుంది. కానీ లేటెస్ట్ గా మహేష్ అభిమానుల ఆగ్రహానికి రష్మిక గురయ్యింది.

తాను రీసెంట్ గా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలు మర్చిపోయింది. ఆమెకి తాను లైఫ్ లో చూసిన మొదటి సినిమా ఏది అంటే తమిళ సూపర్ హిట్ చిత్రం "ఘిల్లి" అని చెప్పుకొచ్చింది. నేను ఎప్పుడు నుంచో దళపతి విజయ్ ఫ్యాన్ అని ఆ సినిమానే మొదట చూసాను అని చెప్పింది. కానీ ఈ చిత్రం మహేష్ బాబు నటించిన పోకిరి సినిమాకి రీమేక్ అని తర్వాత తెలిసిందని చాలా కాన్ఫిడెంట్ గా చెప్పేసింది రష్మిక.

దీనితో ఈ పాయింట్ సోషల్ మీడియాలో మహేష్ ఫ్యాన్స్ కి ఆగ్రహం తెప్పించింది. మహేష్ బాబు సినిమా "ఒక్కడు" కి రీమేక్ గా "ఘిల్లి"ని విజయ్ చేశారని.. దానిని కూడా రష్మిక ఇలా మార్చేయడం బాలేదు అంటూ సూపర్‌స్టార్ అభిమానులు మండిపడుతున్నారు. మినిమమ్ ఓ తెలుగు స్టార్ సినిమాల గురించి ఐడియా లేదు అన్నట్టుగా ఏకీపారేస్తున్నారు. అలాగే ఇతర నెటిజన్స్ కూడా రష్మిక ఇలా అనేసింది ఏంటి అని కూడా నవ్వుకుంటున్నారు.

నిజానికి విజయ్ .. మహేష్ బాబు చేసిన పోకిరి సినిమాని కూడా రీమేక్ చేసి తమిళ్ లో హిట్ కొట్టాడు. మరి రష్మిక ఆ రెండు సినిమాల విషయంలో కన్ఫ్యూజ్ అయ్యిందో ఏమో కానీ ఇపుడు ఇలాంటి సమాధానం చెప్పి బుక్కయ్యిపోయింది. ఘిల్లి సినిమా నుంచి చార్ట్ బస్టర్ సాంగ్ అపిడి పోడే పోడే సాంగ్ కి చాలా సార్లు డాన్స్ చేశాను అంటూ కూడా చెప్పుకొచ్చింది. మరి మహేష్ బాబుతో కూడా సరిలేరు నీకెవ్వరు అనే సినిమా చేసింది కానీ మహేష్ బాబు ఏయే సినిమాలు చేసాడో అనేది రష్మికకు తెలియకపోవడం మాత్రం ఆశ్చర్యకరం.

# బచ్చల మల్లి మూవీ రివ్యూ అండ్ రేటింగ్

చిన్నతనంలో చదువుల్లో బచ్చల మల్లి (అల్లరి నరేష్) టాప్ స్టూడెంట్ మాత్రేమే కాకుండా పదో తరగతిలో మెరిట్ స్టూడెంట్. అయితే ఓ కారణంగా తండ్రిపై విపరీతమైన ద్వేషం పెంచుకొంటాడు. తన తల్లికి తండ్రి చేసిన అన్యాయానికి మానసికంగా చలించిపోవడమే కాకుండా వీధి రౌడీగా మారిపోతాడు. మద్యం, మగువలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకొంటాడు. అలాంటి పరిస్థితుల్లో మల్లి జీవితంలోకి కావేరి (అమృత అయ్యర్) వస్తుంది.


ఉన్నత చదువులు చదువుతాడనుకొన్న మల్లీ జీవితం రోడ్డు పాలు కావడానికి కారణమేమిటి? తండ్రిపై పీకల్లోతు ద్వేషాన్ని ఎందుకు పెంచుకొన్నాడు? తండ్రిపై కోపం తన జీవితంపై ఎలాంటి ప్రభావం చూపించింది? కావేరి తన జీవితంలోకి వచ్చిన తర్వాత జరిగిన సంఘటనలు ఎఫెక్ట్ ఏమిటి? జీవితాన్ని అస్తవ్యస్తం చేసుకొన్న మల్లీ ప్రేమను కావేరి ఫ్యామిలీ అంగీకరించిందా? మల్లి జీవితం గాడిన పడిందా? పోలీస్ అధికారి లక్ష్మీ నారాయణ (రావు రమేష్), గణపతి రాజు (అచ్యుత్ కుమార్) పాత్రలు ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానమే బచ్చల మల్లి సినిమా కథ.

గాడి తప్పిన మల్లీ జీవితం గురించి చెప్పే ప్రయత్నంలో ఉత్తమ విద్యార్థి లైఫ్ ఎలా ఊగిసలాడిందనే పాయింట్‌తో ఎమోషనల్‌గానే దర్శకుడు సుబ్బు మంగాదేవి మొదలుపెట్టాడు. కానీ రొటీన్ సన్నివేశాలు, కొత్తదనం లేని కథ, కథనాల కారణంగా ఏదో పాత సినిమా చూస్తున్నామనే ఫీలింగ్ కల్పించినప్పటికీ.. మధ్యలో కొన్ని సీన్లు హృదయానికి టచ్ అయ్యేలా రాసుకోవడం ఆయన ప్రతిభకు అద్దం పట్టిందని చెప్పవచ్చు. రకరకాల ఎమోషన్స్‌తో ప్రీ క్లైమాక్స్ వరకు కథను లాగినట్టు అనిపించినా.. చివరి 20 నిమిషాల్లో స్టోరీని గ్రిప్పింగ్‌గా, ఎమోషనల్‌గా, గుండెను పిండేసేలా చేసిన విధానంతో ఫుల్ మార్కులు కొట్టేశాడనిపిస్తుంది.

కమెడియన్‌గా ముద్ర వేసుకొన్నప్పటికీ.. ప్రాణం, గమ్యం, శంభో శివ శంభో, మహర్షి లాంటి సినిమాలతో నటుడిగా తనలోని మరో కోణంతో విశేషంగా అభిమానులు సంపాదించుకొన్న యాక్టర్ అల్లరి నరేష్. తనలోని నటుడిని బయటకు లాగే ప్రయత్నంలో చేసిన చిత్రం బచ్చల మల్లి సినిమాగా చెప్పుకోవచ్చు. మల్లిగా తన పాత్రలో పరకాయ ప్రవేశమే చేశారనే చెప్పాలి. కమెడియన్ నరేష్‌కు ఎక్కడా పొంతనా ఉండదు. ప్రీ క్లైమాక్స్ నుంచి చివరి సీన్ వరకు సినిమాను ఓ రేంజ్‌లో నిలబెట్టడమే కాకుండా అవార్డు విన్నింగ్ ఫెర్ఫార్మెన్స్ ఇచ్చారని చెప్పవచ్చు. అల్లరి నరేష్ కెరీర్‌లో మరో బెస్ట్ మూవీగా ఈ సినిమాను చెప్పుకోవచ్చు.

సాంకేతిక విభాగాల విషయానికి వస్తే.. సినిమాటోగ్రఫి, మ్యూజిక్, యాక్షన్ కోరియోగ్రఫి ఈ సినిమాకు ప్లస్ పాయింట్స్. తుని పరిసర ప్రాంతాలను అందంగా తెరకెక్కించారు. విశాల్ చంద్రశేఖర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగుంది. పాటలు అంతగా ఆకట్టుకోలేకపోయాయి. చోటా కే ప్రసాద్ ఎడిటింగ్ సినిమాను గ్రిప్పింగ్‌గా మార్చింది. ఉత్తమ చిత్రాలను అందించే రాజేశ్ దండ అనసరించిన నిర్మాణ విలువలు బాగున్నాయి.

బచ్చల మల్లి సినిమా గురించి ఫైనల్‌గా చెప్పాలంటే.. అల్లరి నరేష్ పెర్ఫార్మెన్స్, యాక్షన్ సన్నివేశాలు, అమృత అయ్యర్‌తో ఎమోషనల్ లవ్ ట్రాక్, ప్రీ క్లైమాక్స్ నుంచి వచ్చే ఎమోషనల్ ఎపిసోడ్ సినిమాకు ప్లస్ పాయింట్స్. పాత కథే అయినప్పటికీ.. భావోద్వేగాలు కొన్ని చోట్ల బలంగా వర్కవుట్ అయ్యాయి. అచ్యుత్ కుమార్ పాత్రను మధ్యలోనే వదిలేయడం వల్ల కన్‌ఫ్యూజన్ రేకేత్తుతుంది. హరితేజ ట్రాక్ చాలా బాగుండటమే కాకుండా సీరియస్‌గా నడిచే కథలో కొంత వినోదాన్ని జొప్పించేలా చేసింది. మంచి కంటెంట్, పెర్ఫార్మెన్స్‌కు స్కోప్ ఉన్న సినిమా. ఈ వారం థియేటర్‌లో చూడదగిన సినిమాల్లో ఒకటి. ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాలను ఇష్టపడే వారికి తప్పకుండా నచ్చుతుంది



PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com